విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

15న అగ్రిగోల్డ్ బాధితుల సామూహిక దీక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ సహా ఏడు రాష్ట్రాల్లో అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కస్టమర్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో సామూహిక దీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా అగ్రిగోల్డ్ ఏజెంట్స్, కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో 15న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల దీక్షలకు సంబంధించి కరపత్రాలను అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏనిమిదేళ్లుగా అగ్రిగోల్డ్ ఏజెంట్స్, కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం పోరాట ఫలితంగా కొంతమంది బాధితులకు రూ.20వేల డిపాజిట్ల లోపు బాండ్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించారనీ, ఇంకా అనేక లక్షల మంది లబ్ధిదారులకు అగ్రిగోల్డ్ తాలూకు బాండ్స్, స్థలాలు ఇవ్వవలసి ఉందని వారు తెలిపారు. జగన్ హామీ ఇచ్చి నాలుగేళ్లయినా అమలు చేయలేదని ఆరోపించారు. అగ్రిగోల్డ్ బాధితులు ఆర్థిక ఇబ్బందులతో వందలాదిమంది ఆత్మహత్యలు, అనారోగ్యాలతో చనిపోయారని, వాళ్ళ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ.10 లక్షల సహాయం తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15 శుక్రవారం విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరుగు సామూహిక దీక్షలలో ఏలూరు జిల్లాకు చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ కార్యక్రమం ముగిసిన తర్వాత ఏలూరు జిల్లాలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు ప్రతి కస్టమర్ వద్దకు వెళ్లి వారిని చైతన్యపరిచి రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు సంసిద్ధం చేస్తామని యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ రాంబాబు, ఎస్. సూర్య నారాయణ, జి నాగేశ్వరరావు, కే జగన్, తదితరులు పాల్గొన్నారు.

"మేరే మట్టి - మేరే దేశ్"

విశాలాంధ్ర-వీరవాసరం: స్వాతంత్ర్య సమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు కోడి నరసింహం అన్నారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదేశాలతో వీరవాసరం మండల బిజెపి ఆధ్వర్యంలో నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం "మేరే మట్టి - మేరే దేశ్" కార్యక్రమాన్ని ఆదివారం వీరవాసరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి పర్యటించి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి దుర్గా మహేష్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దగ్గు రమణ కుమారి, మండల ప్రధాన కార్యదర్శి వేంద్ర దివాకర్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లు ఉమాదేవి, మహిళా మోర్చా కార్యదర్శి సప్పా చల్లాయమ్మ, బాజంకి వెంకట రమణ, గండి వెంకట అప్పారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షీరారామం అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు పట్టణంలోని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి సంబంధించి, ఆదివారం నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పాలకొల్లు వాస్తవ్యులు వేగి కనకరత్నం, ఆమె భర్త శివ రామకృష్ణ జ్ఞాపకార్థం రూ.50 వేలను, ఆలయ కార్య నిర్వహణ అధికారి యాళ్ల సూర్యనారాయణ సమక్షంలో ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావుకు అందజేశారు.

జగనన్న కాలనీ నూతన గృహప్రవేశాలు

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో ఆదివారం జగనన్న కాలనీలో నిర్మించిన నూతన గృహానికి సంబంధించి, గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకొల్లు వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగనన్న కాలనీలో గృహాలను నిర్మించుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే చట్టం ముందు తలదించాల్సిందే

విశాలాంధ్ర-ఆకివీడు: చట్టానికి ఎవరు చుట్టాలు కాదని, తప్పు చేసిన ఎంతటి వారైనా చట్టం ముందు తలదించక తప్పదని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం రూరల్ బ్యాంక్ చైర్మన్ కేశిరెడ్డి మురళి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ చట్ట ప్రకారం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆటంకం లేకుండా టీడీపీ శ్రేణులు సమన్వయం పాటించాలని స్పష్టం చేశారు. కేశిరెడ్డి మురళి, మోటుపల్లి గంగాధర్, పుప్పాల సత్యనారాయణ, అంబటి రమేష్, మోర జ్యోతి రెడ్డి, నిమ్మల నాగు, జక్కి అహ్మద్, అలీ భాయ్, కేశిరెడ్డి దిలీప్, అందే రాజబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

విశాలాంధ్ర-ఆకివీడు: ఆకివీడు లయన్స్ క్లబ్ అంటే ప్రపంచంలోనే ఒక మంచి గుర్తింపు ఉందని ఎమ్మెల్సీ లయన్ వంక రవీంద్రనాథ్, లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. ఆకివీడు ఆదర్శ లయన్స్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోటుపల్లి రత్తయ్య సూర్యవతి ఆనంద నిలయం వృద్ధాశ్రమం నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. డాక్టర్ ఎంవీఎస్ రాజు, చిలువూరి కృష్ణంరాజు, చుండూరి వెంకట్రావు, ఆర్ వి సూర్యనారాయణ రాజు, దాట్ల రామరాజు, దాసరి సత్యనారాయణ, పుప్పాల సత్యనారాయణ, అంబటి రమేష్, మోర జ్యోతి, ఎండి అహ్మద్, గుర్రం అరవింద్‌తోపాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సతీవియోగం

విశాలాంధ్ర-తణుకు: మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకటకృష్ణారావు సతీమణి ముళ్ళపూడి లక్ష్మీ మృతి చెందారు. ఈ సందర్భంగా తణుకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముళ్ళపూడి వెంకట కృష్ణారావుని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రూ. 60 లక్షలతో సిమెంటు రహదారులు

విశాలాంధ్ర-లింగపాలెం: మండలంలో ఇటీవల నరసన్నపాలెం, ముడిచర్ల, వేములపల్లిలలో సిమెంటు రహదారులను వేగంగా నిర్మించారు. ఈ గ్రామాలలో ఐదు రోడ్లను వెయ్యి కిలోమీటర్ల దూరంలో వేశారు. వీటి కోసం మండల పరిషత్ నిధుల నుంచి రూ. 65 లక్షలు ఖర్చు చేశారు. ఎంతోకాలంగా రహదారుల సమస్యతో బాధలు పడుతున్న ప్రజలకు వీటి నిర్మాణంతో ఉపశమనం కలిగింది. ముడిచర్లలో నరసన్నపాలెంలో రెండేసి రహదారులను, వేములపల్లిలో ఒక రహదారిని సిమెంటుతో నిర్మించినట్టు పంచాయతీరాజ్ ఎఇ జగన్నాధరావు తెలిపారు.

యూనియన్ హాస్పిటల్లో అత్యాధునిక గుండె వైద్య సేవలు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: యూనియన్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలతో గుండె సంబంధిత వైద్య సేవలు విజయవంతంగా అందిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ రజిత కుమారి తెలిపారు. ఆదివారం స్థానిక యూనియన్ హాస్పిటల్‌లో ఇటీవల పలువురికి గుండె వైద్య సేవలు విజయవంతంగా అందించినందుకు సహచర వైద్యులతో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వైద్య సేవలు ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే విజయవంతంగా సర్జరీలు, వందకు పైగా యాంజియోగ్రామ్, 25 స్టంట్లు వేసి విజయవంతంగా పూర్తి చేసామని తెలిపారు. ఆర్థోపెడిక్ డాక్టర్ పిఎస్ ఎస్ కే వి గుణ సూర్య, అనస్తీయాలజి డాక్టర్ కే సునీల్, డాక్టర్ కే జై కృష్ణ, డాక్టర్ శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఇలా అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చేదా..!?

విశాలాంధ్ర-పాలకొల్లు: చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్లో లేనప్పటికీ కేసులో ఇరికించేందుకే ఇప్పటికిప్పుడు హడావుడిగా చేర్చారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 30యాక్ట్ పేరుతో ఇళ్ల నుంచి బయటకు రానివ్వడం లేదన్నారు. ప్రశాంతంగా ఉండే పశ్చిమలో 30 యాక్ట్ అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ పరిస్థితులు స్వాతంత్ర్యం రాకముందు ఉంటే అసలు స్వాతంత్రం వచ్చేదా అని ప్రశ్నించారు.

రోజూ ధ్యానం చేయాలి

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రతి ఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ ప్రబోధించిన శ్వాస మీద ధ్యాస ఉంచి రోజూ ధ్యానం చేయాలని తణుకుకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ పి.మణికుమార్ తెలి పారు. స్థానిక శ్రీ సీతారామస్వామి వారి దేవ స్థానంలో మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యానశిక్షణ నిర్వహించారు.

లోక్ అదాలత్‌లో 9901 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 33 బెంచీలు ఏర్పాటు చేశారు. ఏలూరులో 8, భీమవరంలో 5, కొవ్వూరులో 4, నరసాపురంలో 3, తణుకులో 4, తాడేపల్లి గూడెంలో 3, పాలకొల్లులో 1, నిడదవోలులో 1, జంగారెడ్డిగూడెంలో 2, చింతలపూడిలో 1, భీమడోలులో 1 చొప్పున బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 9901 కేసులను పరిష్కారం చేశారు. ఇందులో 9485 క్రిమినల్ కేసులు, 65 మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు, 183 సివిల్ కేసులను రాజీ చేయగా 168 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కారం కాబడినవి.ఏలూరు నందు 1876 భీమవరం నందు 971, చింతలపూడి నందు 513, జంగారెడ్డిగూడెం నందు 887, కొవ్వూరులో 867, నర్సాపురంలో 760, పాలకొల్లులో 601, తాడేపల్లిగూడెంలో 940, తణుకులో 1077, నిడదవోలులో 960, భీమడోలులో 449 కేసులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్ప డిన వివిధ శాఖల అధికారులకు, న్యాయవాదులకు, మిగతా అన్ని శాఖలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ-కం- సీనియర్ సివిల్ జడ్జి జి. రాజేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు.

మూడునెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలి

విశాలాంధ్ర-కైకలూరు: ఉపాధ్యాయుల మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇప్పించాలని ప్రధానోపాధ్యాయులు లేని పాఠశాలలో ఎంఈఓ-1 డీడీఓలుగా చేస్తూ టెక్నికల్ ఇబ్బందులను అధిగమించి మిగిలిన జీతాలను వెంటనే ఇప్పించాలని కోరారు. ఆదివారం కైకలూరు ఎంపీయూపీఎస్ ఉర్దూ స్కూల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీపీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజినేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై నిందలు కాకుండా గురువులను ప్రోత్సహించాలని కోరారు. 25 ఏళ్లుగా ప్రమోషన్‌కు నోచుకోని 96, 98 డీఎస్సీ ఎస్ఏగా ప్రమోషన్లు , నూతనంగా ఎంఈఓ-2 పోస్టులను సృష్టించడానికి, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ పెంచడానికి, 98 ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పోస్టులు ఎమ్మెల్సీ కల్పలత సహాయంతో సాధించినట్టు తెలిపారు. సమావేశానికి అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా అధ్యక్షులు జీవీఎస్ పెరుమాళ్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవీఎస్ రామాంజనేయులు, రాష్ట్ర బాధ్యులు జి.సముద్రుడు, కైకలూరు అధ్యక్షులు డి.జయరామ్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఈశ, పూర్వ అధ్యక్షులు టి. బలరామ్, పీవీ సుబ్రహ్మణ్యం, జిల్లా బాధ్యులు సీహెచ్. ఫణి, డీ రామకృష్ణ నాయుడు, మండవల్లి నుంచి బాధ్యులు మురళీధర్, మండల బాధ్యులు, రాష్ట్ర బాధ్యులు నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కలిదిండి నుంచి రామారావు, దేవానంద్, ఆర్. పార్థు, బాలాజీ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నాయకుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-చింతలపూడి: అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ ఆదివారం జగ్గవరపు ముత్తారెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీక్ష శిబిరంలో టిడిపి మండల అధ్యక్షుడు మాటూరి వెంకట్రామయ్య, నగరపంచాయతీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం,మండల ప్రధాన కార్యదర్శి కోండ్రు దేవా, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు బోడా అనీష్ కుమార్,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టి నరసాపురం: చంద్రబాబు అరెస్టు అనైతిక చర్య అని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీ నారాయణ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొయ్యలగూడెంలో టీడీపీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక నిరాహార దీక్షకు సంఘీభావంగా టి నరసాపురం మండలం నుంచి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం తరలి వెళ్లి మద్దతు తెలిపారు. వాసిరెడ్డి మోహన్ రావు, కాల్నీడి రాంబాబు, గండబోయిన శ్రీను, సందేపూడి సాయి పాల్గొన్నారు.

చాట్రాయి: అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో కోర్టులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం ఉత్కంఠమైన పరిస్థితి ఎదుర్కుంటున్న సందర్భంలో లోకేష్‌తో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్లారు. చనుబండ సెంటర్‌లో టీడీపీ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు (చిట్టిబాబు), సీనియర్ నేతలు పుచ్చకాయల నోబుల్ రెడ్డి పాల్గొన్నారు.

నూజివీడు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని సీఐడీ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా రాష్ట్ర ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకు ఉంటాయని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చంద్రబాబు అరెస్టులను నిరసిస్తూ ముద్దరబోయిన నేతృత్వంలో టీడీపీ శ్రేణులు నిరాహార దీక్ష చేపట్టాయి.

టీడీపీ నాయకులు అట్లూరి రవీంద్ర, మున్సి పల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నియోజకవర్గ టీడీపీ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్ తదితరులు ఉన్నారు.

భీమవరం: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ భీమవరం నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరాహార దీక్ష నిర్వహించారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి హౌస్ అరెస్టు కావడంతో తన నివాసంలో నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు యేసుపాదం, బిసి సెల్ జిల్లా నాయకులు చెల్లబోయిన సుబ్బారావు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి నౌషాద్ పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక కృష్ణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు అరెస్టుపై దందుడుకుగా వ్యవహరించిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ నాయకులు ఆదివారం చేపట్టిన నిరాహార దీక్షకు ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు సంఘీభావం తెలిపారు.

తణుకు: పదవులు అధికారం ఎవరికి శాశ్వతం కాదని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. చంద్రబాబు అరెస్ట్ చేయటాన్ని నిరసిస్తూ ఆదివారం పట్టణంలో కోర్టు ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద శాంతియుతంగా టీడీపీ శ్రేణులు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మేటి సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు: టీడీపీ అధినేత చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం పాలకొల్లులోని ఆయన నివాసం వద్ద చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ముసునూరు: చంద్రబాబునాయుడు ఆరెస్టుకు నిరసనగా ఆదివారం మండలంలోని కాట్రేనీపాడులో టీడీపీ నాయకులు గద్దల సుహాసని మోహనరావు, బడిపాటి సాంబయ్య, రాపర్ల ప్రతాప్, రాపర్ల బాలకృష్ణ, రాపర్ల సత్యనారాయణ, ముక్కయ్య, సూర్యదేవర శ్రీనివాసరావు, సోంగా ఇస్సాక్, వెంకటరావ్, పిన్నబోయిన మంగయ్య, చంటి, శ్రీను నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

లింగపాలెం: చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ లింగపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీక్షలో కూర్చున్నారు. రంగాపురం, నరసన్నపాలెం, కె.గోకవరం సర్పంచ్‌లు ముసునూరు రాము, కూరపాటి రత్తయ్య, యలమంచి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సంఘ నాయకులు పిల్లల శ్రీనివాస్‌యాదవ్, చెన్ను శ్రీనివాస్, తాళం సోంబాబు, కందుల కేశవ, ఘంటా శ్రీనివాస్ తదితరులు దీక్ష చేపట్టారు. ముందుగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి రిలే దీక్షను మొదలుపెట్టారు. లింగపాలెం టీఈపీ నాయకులు చేస్తున్న రిలే దీక్షను పోలీసులు విరమింప చేశారు. ఈ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నాయకులు లింగపాలెంలో రిలే దీక్ష చేపట్టారు. కొన్ని గంటలు తరువాత ధర్మాజీగూడెం ఏఎస్ఐ రాంబాబు దీక్షాశిబిరం వద్దకు వచ్చి మండల కేంద్రాలలో దీక్షలకు అనుమతి లేదని నాయకులకు తెలిపారు. తమకు సహకరించి దీక్షను విరమించాలని కోరారు. దీంతో దీక్షలో కూర్చున్న వారంతా దీక్షను విరమించారు.

బుట్టాయిగూడెం: జనరంజక పాలన చంద్రబాబుకే సాధ్యం అని టిడిపి పోలవరం ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో టిడిపి బుట్టాయి గూడెం కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

కొయ్యలగూడెం: చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరుతూ పట్టణంలో, మండల, పట్టణ, నాయకుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, బలుసు నాగేశ్వరరావు, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, బెల్లాని శ్రీనివాస్, షేక్ బాషా, ఆకుల అరుణ,పెండ్యాల రమాదేవి, చెరుకూరి రమ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, సరిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కంకిపాటి బాబురావు, ఉద్దండం లెజెండ్, నాగబాబు, కోడెల్లి వెంకటేష్, పూలపల్లి వెంకటరావు, బొబ్బర చిన్నరాజు, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోడూరు: చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పిలుపు మేరకు టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాలకొల్లు- మార్టేరు రోడ్డులో కవిటం వంతెన వద్ద ఆదివారం వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉందని నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదని తెలిపారు. అక్కడ నుండి వెళ్లాలని కోరారు దీనికి వారు వినకపోవటంతో నాయకులను పోడూరు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. దాంతో వారు అక్కడే నిరసన తెలిపారు.

వీరవాసరం: చంద్రబాబు అరెస్ట్ పూర్తిగా కక్ష పూరితంగా చేసిన పనని తెలుగు యువత కౌరు శివకృష్ణ తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు మండలంలోని నౌడూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. యరకరాజు సుబ్బరాజు, పాలా రామచంద్రుడు, మేక సుబ్బారావు, దొంగ సాంబశివ, పిల్ల వెంకటేశ్వరరావు, ఆదారి శ్రీను, కాళ్ల అప్పారావు, కడలి సత్యనారాయణ,దొంగ శ్రీను, కడలి ప్రసాదు, కేతా శ్రీనివాసు, జోగి చిన్నా, వనుం ఏడుకొండలు, కౌరు మధు కడలి రాంబాబు, కండిబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్కీంలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-భీమవరం: కమిషనర్, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్, ఎన్.హెచ్.యం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులు, జిల్లా కలెక్టరు ఆదేశముల ప్రకారము జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నందు నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్కీమ్ నందు ఈ క్రింద తెలుపబడిన పోస్టులకు ఒక సంవత్సర కాలమునకు కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ విధానములో భర్తీ చేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి మహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 మెడికల్ ఆఫీసర్ (కాంట్రాక్ట్ బేస్), 25 స్టాఫ్ నర్స్ (కాంట్రాక్ట్ బేసిస్), 10ఫార్మసీ స్ట్ (కాంట్రాక్ట్), 4 లాబ్ టెక్నీషియన్స్ (కాంట్రాక్ట్ బేసిస్), 6 డేటా ఎంట్రీ ఆపరేటర్ (ఔట్ సోర్సింగ్), 12 నాల్గవతరగతి ఉద్యోగి, లాస్ట్ గ్రేడ్ సర్విస్ (ఔట్ సోర్సింగ్) మొత్తము 68 వివిధ పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. పైన తెలియజేసిన పోస్టులకు (కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ సంబంధించిన విద్యార్హతలు, దరఖాస్తు కొరకు, ఇతర వివరాలకు సంబంధించిన మరిన్ని వివరములకు ఈ క్రింద తెలిపిన వెబ్ సైట్ సందర్శించవలసినదిగా తెలియజేయడమైనదన్నారు. అర్హతగల అభ్యర్థులు https://westgodavari.ap.gov.in, https://eluru.ap.gov.in వెబ్ సైట్ నందు పొందు పరచిన దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకుని, దరఖాస్తుతో పాటు తమ విద్యార్హతలు, అన్ని సర్టిఫికెట్లు ఒక జిరాక్స్ సెట్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, ఏలూరు నందు ఈ నెల 11 నుండి 16వ తేదీ వరకు ఉదయం గం.10.30 ని. నుండి సాయంత్రం గం. 5 వరకు కార్యాలయపు పని దినములలో మాత్రమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాదికారి, ఏలూరు వారి కార్యాలయము నందు అందజేయవలెనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ స్థాయి టీంకు పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర-పెదవేగి: విజయరాయి పంచాయతీ కార్యదర్శి వలపుల సౌజన్య జాతీయస్థాయి బాస్కెట్బాల్ టీం కు ఎంపికయ్యారు. ఈనెల 9న విజయవాడలో జరిగిన అఖిలభారత సివిల్ ఎంప్లాయిస్ స్టేట్ సెలక్షన్స్ లో జరిగిన పోటీలలో సౌజన్య జాతీయస్థాయికి ఎంపిక అయింది. జాతీయస్థాయి క్రీడలు వచ్చే నెల అక్టోబర్లో ఏలూరు జిల్లా నుంచి ఎంపికైన పంచాయతీ కార్యదర్శి సౌజన్య రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనుంది. జాతీయ స్థాయికి ఎంపికైన సౌజన్యను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జడ్పీ చైర్మన్ జి పద్మ ప్రసాద్, జిల్లా అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, మాట్లాడుతూ సౌజన్య విధులలోనూ, క్రీడలలోనూ రాణిస్తుందన్నారు.